క్లుప్తంగా


కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



కేటీఆర్‌తో నాయకులు

కందుకూరు: మాజీ మంత్రి కేటీఆర్‌ను సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో పాటు కందుకూరుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ, పాండురంగారెడ్డి, దర్శన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు విరాళం



ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రంధి కిషోర్

దిల్‌సుఖ్‌నగర్: సాయి అనురాగ్ కాలనీలోని కావ్య ఎవెన్యూకు చెందిన గ్రంధి కిషోర్ కుమారుడు విహాన్ ఆర్య ఉపనయనం సందర్భంగా సోమవారం ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ. ౨ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధి కిషోర్ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థి గృహం విద్యార్థులకు బిల్డింగ్ నిర్వహణ, క్లీనింగ్ చేయటంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ విజ్ఞప్తి మేరకు ఆక్యూమ్ క్లీనింగ్ మెషిన్ కోసం విరాళాన్ని ఉపయోగించాలని కమిటీని కోరారు.

భక్తి మార్గంలో నడవాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



పూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి, నాయకులు

తలకొండపల్లి: ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపూర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నారాయణ్‌రెడ్డి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, రమేష్, శ్రీశైలం, రఘుపతి, కాంగ్రెస్ సీనియర్ నేత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, చీమర్ల అర్జున్‌రెడ్డి, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, ఈఓ స్నేహలత, ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసాచారి, హరిమోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జగ్గారెడ్డి, నయీముద్దీన్, క్లర్క్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహభావంతో మెలగాలి

ఏసీపీ రంగస్వామి

ఆమనగల్లు: పోలీసులు ప్రజలతో స్నేహభావంతో మెలగాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి సూచించారు. ఆమనగల్లు పోలీసు స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించారు. పీఎస్ సిబ్బందితో ఏసీపీ మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో స్నేహభావంతో మెలగాలని.. పూర్తి వివరాలు తెలుసుకుని కేసులు నమోదు చేయాలని.. వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల ఏసీపీ రంగస్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బల్‌రాం, ఏఎస్ఐలు యాదయ్య, బాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌కు ‘ఉత్తమ్‌భారత్’ అవార్డు

మంచాల: ఎమర్జింగ్ సోషల్ వర్కర్ ఆఫ్ ద ఇయర్ కేటగిరీలో మంచాల మండలంలోని ఆరుట్లకి చెందిన నాయనంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ్ భారత్ పురస్కార్-2023 అవార్డు అందుకున్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నట్లు సోమవారం తెలిపారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇండియా వారు ఈ అవార్డుకు ఎంపిక చేశారని అన్నారు. రాజస్థాన్ ఎమ్మెల్యే శ్రీరామ్ సహాయ్ వర్మ, మెంబర్ మినిస్ట్రీ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ సంకేత్, ప్రతాప్ యూనివర్సిటీ రాజస్థాన్ వైస్ చాన్స్‌లర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇండియా ఫౌండర్ చైర్మన్ రెహ్మాన్‌కు ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఏసునామం.. భక్తి పరవశం

- ఘనంగా క్రిస్మస్ సంబురాలు
- శాంతి సందేశాలు వినిపించిన పాస్టర్లు
- క్రీస్తు బోధనలు ఆచరణీయం
- మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

మహేశ్వరం: క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి సూచించారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలోని ఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి శాంతి కోసం కృషి చేయాలన్నారు. శాంతి కరుణ, సహనం, ప్రేమ క్రీస్తు బోధించారని, దానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలన్నారు. సర్వమత సహనానికి తెలంగాణ దిక్సూచీగా నిలుస్తుందన్నారు. అనంతరం ఫాదర్, పాస్టర్‌లు సబితారెడ్డిని సన్మానించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత, మాజీ సర్పంచ్‌లు సురేష్, లక్ష్మయ్య, ఎంబీ చర్చి చైర్మన్ జయరాజ్, కార్యదర్శి సురేష్, పాస్టర్ ప్రకాష్‌రావు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

ప్రత్యేక గీతాలాపన

మహేశ్వరం: క్రిస్మస్ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి, కుటుంబ సభ్యులతో చర్చిలకు వచ్చారు. ఏసుక్రీస్తు జననం తెలిపే నాటికలు అందరినీ అలరించారు. క్రైస్తవ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, వాక్య పఠనం చేశారు. క్రిస్మస్ తాత వేషధారణతో చిన్నారులను అలరించారు. చర్చిల్లో విద్యుత్ దీపాలు, రంగు రంగుల కాగితాలతో అలంకరణ చేసి సుందరంగా చేశారు. అన్న సంతర్పణ నిర్వహించారు. మండలంలోని మహేశ్వరం, తుమ్మలూరు, సుభాన్‌పూర్, కల్వకోల్, కేకేబస్తీ, నాగారం తదితర గ్రామాల్లో క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో క్రైస్తవులు శాంతి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు థామస్‌రెడ్డి, స్లీవారెడ్డి, ఉపసర్పంచ్ దేవేందర్, మాజీసర్పంచ్‌లు సత్తయ్య, లిల్లీపూర్ సెయింట్ థామస్ చర్చి ఫాదర్ డానియేల్, పాస్టర్ సురేష్‌కుమార్, నాయకులు రఘుపతి, ఆనందం, లాజర్, సంజీవ, అనంతయ్య పలువురు పాల్గొన్నారు.



మహేశ్వరం: రావిర్యాలలో నిర్వహించిన వేడుకలో ఎమ్మెల్యే సబితారెడ్డి



పహాడీషరీఫ్: శ్రీరాంకాలనీ కర్మేల్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ గిద్యోన్



మీర్‌పేట: వేడుకలో పాల్గొన్న భక్తులు



హుడాకాంప్లెక్స్: క్రిస్మస్ కానుకలతో క్రైస్తవులు



కందుకూరు: వేడుకలో పాల్గొన్న విశ్వాసులు

చిన్నారులతో కేకులు కట్ చేసి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరాం కాలనీలోని కర్మేల్ చర్చిలో ఆదివారం రాత్రి క్రిస్మస్ ఈవ్, క్యాండిల్ లైట్ సర్వీస్‌ను నిర్వహించారు. సోమవారం ఉదయం నూతన వస్త్రాలు ధరించిన క్రైస్తవులు చర్చికి చేరుకొని ఆరాధన చేశారు. ఈ సందర్భంగా ఏసు పుట్టుకకు సంబంధించి ఆటలు, పాటల ద్వారా వివరించారు. అనంతరం పాస్టర్ గిద్యోన్ సందేశాన్ని వినిపించారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేటలో

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని చర్చీలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రశాంతిహిల్స్‌లోని షిలో ఫుల్‌గాస్పెల్ సొసైటీ చర్చిలో జరిగిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలకు స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్‌కుమార్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి పాస్టర్ వరప్రసాద్ క్రీస్తు సందేశాన్ని బోధించారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

హుడాకాంప్లెక్స్: ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ జరుపుకొంటారని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ అన్నారు. సోమవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హోలీ లార్డ్‌చర్చి, ఆల్‌మైటీ చర్చిల్లో జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్‌రెడ్డి, సుదర్శన్‌ముదిరాజ్, మల్లేష్, పాస్టర్‌లు రెవరెండ్ పాల్‌రాజ్, డేవిడ్‌శేఖర్, దేవకృపానందం పాల్గొన్నారు.

కందుకూరు చౌరస్తాలో

కందుకూరు: క్రిస్మస్ పండుగను మండల పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్టియన్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కందుకూరు చౌరస్తాలోని చర్చిలో పాస్టర్ బడే రాబర్ట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆటపాటలు, డ్యాన్స్‌లతో క్రిస్మస్ వేడుకలను సంతోషంగా గడిపారు.

నేడు దిల్‌సుఖ్‌నగర్‌లో దత్తాత్రేయ జయంతి

చైతన్యపురి: దక్షిణ షిరిడీగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో మంగళవారం శ్రీదత్తాత్రేయ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. ఉదయం ఆరు గంటలకు సాయిబాబాకు 108 కలశలతో కృష్ణ, తుంగభద్ర పవిత్ర నది జలములు, ఆవుపాలతో మంగళస్నానం, 6.50 గంటలకు 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్ప అలంకరణ మహోత్సవం, 8.30 గంటలకు శ్రీసాయి సత్యవ్రతములు, అనంతరం ఓం సాయి శ్రీసాయి జయజయసాయి నామ ఏకాహం, శ్రీచండీ సహిత ఆయుష్య ధన్వంతరి హోమం ఉంటుందన్నారు. బుధవారం సాయంత్రం శ్రీదత్తసాయిబాబా విశేష పల్లకి ఊరేగింపు మహోత్సవం నిర్వహించటం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీధర్‌గుప్తా

హయత్‌నగర్: హయత్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మహాసభ నూతన అధ్యక్షుడిగా అగ్గి శ్రీధర్ గుప్తా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌గుప్తా మాట్లాడుతూ.. పేద వైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, వెనుకబడిన వారికి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకంటి కిరణ్ కుమార్‌గుప్త, కొత్త రవి, తడకమల్ల విజయ్‌కుమార్, ముచ్చర్ల మురళీధర్, అమరవాది బాలకృష్ణ పాల్గొన్నారు.



ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న సంఘం నాయకులు

రామజన్మభూమి అక్షింతలు వితరణ

మన్సురాబాద్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో రామజన్మభూమి అక్షింతల వితరణ, కళశాల పూజ వైభవంగా జరిగింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ అక్షింతలను జనవరి 1 నుంచి 15 వరకు గడగడపకు పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

మూసారంబాగ్‌లో..

మలక్‌పేట: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం, దిల్‌సుఖ్‌నగర్ విభాగ్ ఆధ్వర్యంలో సోమవారం సలీంనగర్‌లో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతల ఊరేగింపు నిర్వహించారు. మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ నేతలు స్వామి వారికి అక్షింతలకు స్వాగతం పలికారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. జనవరి 24న నిర్వహించనున్న ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అన్ని దేవాలయాల్లో ఉదయం 11 గంటల నుంచి భజన, నామ సంకీర్తన, సాయంత్రం ప్రతీ ఇంటి ముందు దీపాలు వెలిగించాలన్నారు. సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, మోహన్, దేవేందర్, శ్రీధర్‌రెడ్డి, రాముయాదవ్, లక్ష్మణ్‌రావు, వరప్రసాద్, చందు, మల్లేష్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నర్సింహారెడ్డి



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వైకుంఠ ఏకాదశి కానుకల లెక్కింపు

పహాడీషరీఫ్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులు రూ.1,25,251 కానుకలుగా సమర్పించారు. ఈ మేరకు సోమవారం ఆలయంలో భక్తులు రాయించిన చదివింపులను ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేష్ వాల్మీకి, ఈవో మురళీ కృష్ణల పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దేవాలయానికి ఈసారి వేల సంఖ్యలో భక్తులు రావడం హర్షణీయమన్నారు. ప్రస్తుతం కేవలం భక్తులు రాయించిన విరాళాలనే లెక్కించామని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హుండీ ఆదాయాన్ని కూడా త్వరలోనే లెక్కిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మశంకర్ గౌడ్, కృష్ణ నాయి, సహదేవ్, అశోక్ ముదిరాజ్, ప్రధాన అర్చకుడు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

బీఆర్‌ఎస్‌పై ఎమ్మెల్యే మల్‌రెడ్డి ఫైర్

యాచారం: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పని అయిపోయిందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. యాచారం మండల పరిధిలోని నల్లవెల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 మంది కార్యకర్తలు సోమవారం తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో కేసీఆర్ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాలను అప్పుల ఊబిలో నెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అవరోధాలను దాటి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిచేస్తామంది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నల్లవెల్లి ఎంపీటీసీ లక్ష్మీపతిగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, అరవింద్‌నాయక్, హరికృష్ణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

పనులపై నివేదిక ఇవ్వండి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ఇదివరకు ప్రారంభించిన పనులు, నిధులు ఉన్నా ప్రారంభానికి నోచుకోని పనులపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

పులిమామిడిలో ఘనంగా మహా పడిపూజ

కందుకూరు: మండలంలోని పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించారు. గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామితో పాటు శ్రీనిఖిలేశ్వరానంద స్వామి విగ్రహాలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడి పూజ చేసి అయ్యప్పస్వామి విగ్రహాన్ని డప్పువాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతం అంతా మార్మోగిపోయింది. అనంతరం స్వాములకు గురూజీ దంపతులు భిక్ష ఏర్పాటు చేసి ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



స్వామికి హారతి ఇస్తున్న గురూజీ దంపతులు, స్వాములు

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి



సైదాబాద్ రెడ్డిబస్తీలో స్వెటర్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ఎల్‌బీనగర్: భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఝాన్సీలక్ష్మీబాయి యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లోని విజేతలకు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, కొత్త రవీందర్‌రెడ్డి, కొంతం నవకిషోర్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు కొత్రా రవిశంకర్, నాయకులు నూతి శ్రీనివాస్, అంజన్‌కుమార్ గౌడ్, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, విషువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మన్సురాబాద్‌లో వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి నివాళి అర్పించారు.

మూసారంబాగ్‌లో..

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కొత్తకాపు రవీందర్‌రెడ్డి హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సురేందర్, కొప్పుల దినేష్, లక్ష్మారెడ్డి, రాముయాదవ్, ప్రవీణ్, చందు, పాల్గొన్నారు.

సైదాబాద్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి సేవలు చిరస్మరణీయమని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని సైదాబాద్ రెడ్డిబస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం సైదాబాద్ ప్రభుత్వ బధిరుల పాఠశాల, బీ-బ్లాక్స్‌లోని అంధ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌చందర్జీ, రవీందర్‌రెడ్డి, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

దిల్‌సుఖ్‌నగర్: అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వాజ్‌పేయి చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. పలుచోట్ల వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరలు, అనాథ విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు.

బియ్యం పంపిణీ

చంచల్‌గూడ: బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్ ఆధ్వర్యంలో కుర్మగూడలోని పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల కన్నా వాజ్‌పేయి దేశ భద్రత, ప్రజల రక్షణకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సుభాష్‌చందర్‌జీ, రవీందర్‌రెడ్డి, దేవరాజు, కదారి రాము పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

నాగోలు: ఘంటసాల గారితో కలిసి ఎన్నో భక్తి గీతాల కచేరీలు చేయడం తన పూర్వ జన్మ సుకృతం అని అలనాటి సుప్రసిద్ధ నేపథ్య గాయని విజయలక్ష్మిశర్మ అన్నారు. స్వరఝరి కల్చరల్ అసిసోయేషన్, కొమర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ నాగోల్ సీనియర్ సిటజన్స్ ఫోరమ్ హాల్లో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 101 జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి స్వర నీరాజనం సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయలక్ష్మి శర్మ పాల్గొని మాట్లాడుతూ.. ఘంటసాల గాయనీ గాయకులందరినీ ఎంతో ప్రోత్సహించేవారన్నారు. స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ వారు ఘంటసాల పాడిన పాటలను భావితరాలకు అందించటానికి ఇప్పటి దాకా 93 కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ గాయకులు నూకల ప్రభాకర్, జ్ఞానకుమర్, సంగమేశ్వర రెడ్డి, వరప్రసాద్, పవన్ కుమార్, గంగాధర్, విజయలక్ష్మి, హిరన్‌బాల, సత్యశ్రీ, పావని, ఘంటసాల ఏక గళ గీతాలు, యుగళ గీతాలు పాడి ప్రేక్షకులకు వీనుల విందు చేశారు. కార్యక్రమంలో కొమర్రాజు జ్ఞాన కుమార్, తిమ్మారెడ్డి, యశ్వంత్ రావు, పరశురామ్, సంజీవరాణీ, అశాలత, సీతారామరాజు పాల్గొన్నారు.



విజయలక్ష్మి శర్మను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

యజ్ఞ పల్క్య ఆశ్రమ పీఠాధిపతి విద్యానందగిరి

ఆమనగల్లు: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని యజ్ఞ పల్క్య ఆశ్రమ పీఠాధిపతి పర విద్యానందగిరి మాతాజీ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని సద్గురు శ్రీ నిత్య శుద్ధానంద క్షేత్రంలోని శ్రీ రామదూత ఆశ్రమంలో రెండు రోజులుగా ప్రథమ వేదాంత జ్ఞాన మహాసభలు కొనసాగుతున్నాయి. శ్రీ రామదూత ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శివానందస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదాంత జ్ఞాన మహాసభలో సోమవారం.. సుప్రభాతం మేలుకొలుపు, దేవతార్చనలు, విష్ణు సహస్రనామ యజ్ఞం, భగవద్గీత ద్వితీయ షట్కం పారాయణం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా పర విద్యానందగిరి మాతాజీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని కోరారు. అనంతరం భక్తులకు ఆధ్యాత్మిక క్విజ్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆమనగల్లు మాజీ ఎంపీపీ లలితమ్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు రామ్మోహన్, యాదయ్యగుప్త, చంద్రశేఖర్, శ్రీను, నర్సింహ, స్థానికులు రాము, శ్రీను, పలువురు ఆశ్రమ పీఠాధిపతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివానందస్వామి